
# పదచదరంగం

***సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ జూన్ 15, 2007.*** **కూర్పు : సుశ్రీ.**



**ఆధారములు**

**అడ్డం:** 1. ఓ ఔషధ విలువలున్న పూజింపబడే మొక్క; ఓ యండమూరి నవల. (3)

3. 'అని', 'విని', ' పని' పదములలోని అక్షరముల సంయోగం (యూనియన్) అస్తవ్యస్తంగా. (4)

7. 'కౌరవ', 'గౌరవ', 'ఆరవ' పదాలన్నిటిలో కనిపిస్తున్నది. (2)

8. ఖజానా లేదా భాండాగారమును కనిపెట్టుకుని ఉండే అధికారి. (5)

9. ఘనము కాదండి. ఛందస్సులో లఘువు, గురువులతో ఏర్పడేవి, ఒక్కటి మాత్రమే! (3)

11. 'నిశీథిని'లో మొదటి, 'ఉపకారి'లో చివరి రెండు,

'ధారణ'లో చివరి అక్షరముల కలయిక. (4)

12. మోక్షసాధనకై తపించువాడు. (4)

14. కృష్ణుని అన్న! హలాయుధుడు. (5)

17. ఎవరిపైనా అధారపడక, ఆయన --కృషితోనే పైకి వచ్చాడండి. (2)

19. ఓ మాటలు నేర్చే పక్షి మొదటి రెండక్షరాలతో త్రేతాయుగ పురుషుడి నామాన్ని స్మరించండి. (2)

20. 'అతనెవరు?'లో 3,1. (2)

22. సరస్వతి, అలనాటి ఓ ప్రముఖ పత్రిక. (3)

24. మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఏర్పాటైన ---- సమితి. (4)

26. చలికాలంలో ఉదయాన్నే గడ్డి పై ముత్యాలవలే ప్రకాశించే అవపాతన బిందువులు. (4)

**నిలువు:** 1. గుజ్జుము. (4) 2. ఉప్పు. (4)

3. వేలిముద్ర చదువులను --- చదువులు అనడం పరిపాటి. కుడి ఎడమైనా పొరపాటు లేదు. (3)

4. పదవిలో ఉన్నవారికి 'ఈ కారము' ఉంటుంది. (5)

5. ఓ తెలుగు సంవత్సరము. (3) 6. పెళ్ళి. (4)

10. 'ముక్కెర'కు మొదటి, 'చక్షువు'కు మధ్య, 'బుగ్గ'లో కొమ్ము విరిగిన మొదటి అక్షరముల కలయిక. (3)

13. లోభి చేతినుండి ధనం రాలుతుందా? క్రింద నుండి పైకి. (3)

15. సహస్రనామ తత్తుల్యం. (4)

16. భూమికి --- లేడు. వీడికింత పౌరుషమా? తలక్రిందులుగా. (3)

17. ఓ తెలుగు సంవత్సరము. (3)

18. వేగమునకు పర్యాయ పదం; పూర్ణానుస్వారముతో ముగుస్తూ తలక్రిందులుగా. (2)

21. మాతృ, పితృ, ఆచార్య తరువాత --- దేవోభవ! (3)

23. వేమన, సుమతీ శతక పద్యములు మనకు తెలియజేసేది. తలక్రిందులైంది. (2)

25. నీరు నిలువ ఉంటే ఇది వస్తుంది. (2)